# ముక్కా వ్యూహం.. వైసిపి కకావికలం

**సర్పంచ్‌చే నాలుగు సార్లు ఎమ్మెల్యేకు చెక్..**
**గెలుపే ధ్యేయంగా ఇంటిల్లిపాది ప్రచారం**
**అవమానించిన చోటే అధినాయకుడైన వేళ**
**రూపానంద రెడ్డి చాణిక్యానికి వైకాపా కంచుకోట బద్దలు**
**చెప్పి మరి బాగా వేసిన ముక్కా సైన్యం**





అన్నమయ్య జిల్లా బ్యూరో, మేజర్‌న్యూస్: ఆయన ఒకప్పుడు సామాజిక కార్యక్రమాలు నిర్వహిస్తూ, వ్యాపారవేత్తగా తన ప్రాంతంలో పేదలకు ఎంతో కొంత సహాయం అందించాలని ఉద్దేశంతో అనేక కార్యక్రమాలు నిర్వహిస్తూ ఉండేవారు. వైయస్సార్‌తో ఉన్న సన్నిహితంతో వైయస్ జగన్మోహన్ రెడ్డి స్థాపించిన వైసీపీ పార్టీకి అండదండగా ఉంటూ 2019 ఎన్నికల్లో పార్టీ గెలుపు కోసం బాగానే ఖర్చు చేశారు. అయితే తన సేవలు వినియోగించుకొని తనను పట్టించుకోకుండా, అవమానించడంతో వైసిపి నుండి టిడిపిలోకి చేరి, రైల్వే కోడూరు టిడిపి ఇన్చార్జిగా నియమితులై, తమకు అత్యంత సన్నిహితుడైన అరవ శ్రీధర్‌ను జనసేన తరపున

8లో

17
సూర్య
నేటి దినపత్రిక
www.suryaa.com
వైఎస్ఆర్ కడప / అన్నమయ్య
05 బుధవారం, జూన్ 2024 పేజీలు: 08

# కూటమి దెబ్బ వైకాపా అబ్బా


















**వైకాపా దారుణ ఓటమి**
**ఊహించని విజయాలు సాధించిన కూటమి అభ్యర్థులు**
**అన్నమయ్య, కడప జిల్లాలో కూటమి అభ్యర్థుల హవా**
**చేతులెత్తేసిన వైసిపి**
**కూటమి దెబ్బకు రెక్కలు విరిగిన ఫ్యాన్**
**అన్నమయ్య లో నాలుగు, కడపలో 5 చోట్ల గెలుపు**

అన్నమయ్య జిల్లా బ్యూరో, మేజర్ న్యూస్‌బీ 2019లో 151 సీట్లు గెలిచిన వైకాపా విజయాన్ని చూసి చరిత్రలో ఇలాంటి విజయం మరొకరికి దక్కదని ఆంధ్ర రాష్ట్ర ప్రజలతో పాటు ప్రతి ఒక్కరు అనుకున్నారు. అయితే వైకాపా ప్రభుత్వం వైఫల్యం ఎండ కట్టడంలో పూర్తిగా సఫలమైన టిడిపి, జనసేన, బిజెపి కూటమి చరిత్రలోనే కాదు ఇక ఎప్పుడూ ఆంధ్ర రాష్ట్రంలో ఊహకు అందని భారీ విజయాన్ని సాధించి అందరిని అబ్బురపరిచింది. 2024 సార్వత్రిక ఎన్నికల్లో భాగంగా మే 13న జరిగిన పోలింగ్లో హోరా హోరీగా పోటీ ఉంటుందని అందరూ అనుకున్న జూన్ 4 న వచ్చిన ఫలితాలలో కూటమి హవా అందరినీ అబ్బురపరిచింది. వైఎస్ఆర్సిపి పార్టీకి కనీసం ప్రతిపక్ష హోదా కూడా లేకుండా దారుణంగా దెబ్బతీయడం చూస్తుంటే ఈసారి ఆంధ్ర రాష్ట్ర ప్రజలు కూటమికి ఎలా మద్దతు ఇచ్చారో స్పష్టంగా అర్థమవుతుంది. వైయస్ ఫ్యామిలీకి, పెద్దిరెడ్డి ఫ్యామిలీకి కంచు కోటలుగా ఉన్న అన్నమయ్య జిల్లా, కడప జిల్లాలో కూడా కూటమి దెబ్బకి ఫ్యాన్ రెక్కలు విరిగిపోయాయి. అది ఎంతలా అంటే అన్నమయ్య జిల్లాలో ఆరు స్థానాలలో నాలుగు కూటమి అభ్యర్థులు, రెండు వైకాపా అభ్యర్థులు అలాగే కంచుకోటైన కడప జిల్లాలో ఏడు స్థానాలకు గాని ఐదు స్థానాలు కూటమి అభ్యర్థులు, రెండు స్థానాలు జగన్మోహన్ రెడ్డి తో కలిపి వైకాపా సాధించడం చూస్తుంటే ప్రజలు వైసీపీకి భారీ షాక్ ఇచ్చారని స్పష్టంగా అర్థం అవుతుంది.

## అన్నమయ్య జిల్లాలో కూటమి జోరు

కొత్తగా ఏర్పడిన అన్నమయ్య జిల్లాలో కూటమి జోరు స్పష్టంగా కనబడింది. రైల్వే కోడూరు ఎస్సీ నియోజకవర్గంలో జనసేన తరపున పోటీ చేసిన అరవ శ్రీధర్ నాలుగు సార్లు ఎమ్మెల్యేగా పనిచేసిన కొరముట్ల శ్రీనివాసులపై 11101 ఓట్లతో విజయం సాధించారు. అలాగే పార్లమెంట్ కేంద్రమైన రాజంపేటలో జడ్పీ చైర్మన్, వైకాపా అభ్యర్థి అమర్నాథరెడ్డి టిడిపి అభ్యర్థి సుగవాసి బాలసుబ్రమణ్యం పై 7016 ఓట్లతో విజయం సాధించారు. ఇక హోరాహోరీగా జరిగిన అన్నమయ్య జిల్లా కేంద్రం రాయచోటిలో వరుసగా నాలుగు సార్లు గెలిచిన గడికోట శ్రీకాంత్ రెడ్డి పై మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి సంచలన విజయం సాధిస్తూ 2495 ఓట్లతో చరిత్ర సృష్టించారు. తంబళ్లపల్లి నియోజకవర్గంలో పెద్దిరెడ్డి ద్వారకనాథ్ రెడ్డి టిడిపి అభ్యర్థి జయచంద్ర రెడ్డి పై 10510 ఓట్లతో విజయం సాధించారు. ఇక మైనార్టీల మధ్య జరిగిన మదనపల్లి అసెంబ్లీ పోరులో టిడిపి అభ్యర్థి షాజహాన్ భాష , వైసిపి అభ్యర్థి నిషార్ అహ్మద్ పై 5509 ఓట్లతో విజయం సాధించారు. ఇక పీలేరు నియోజకవర్గంలో టిడిపి అభ్యర్థి నల్లారి కిషోర్ కుమార్ రెడ్డి ప్రస్తుత ఎమ్మెల్యే చింతల రామచంద్రారెడ్డి పై 25081 భారీ మెజార్టీతో విజయం సాధించారు. మొత్తానికి అన్నమయ్య జిల్లాలో కూటమి నాలుగు, వైకాపా రెండు స్థానాలలో విజయం సాధించారు.

## వైయస్ కంచుకోటలో కూటమి సునామి..

వైయస్ కుటుంబ కంచుకోట గా పిలవబడే కడప జిల్లాలో కూటమి సునామీ సృష్టిస్తూ అసలు ఎవరికి అందని విజయాలను సాధించి చరిత్ర సృష్టించింది. గత ఎన్నికలలో ఒక్క స్థానం కూడా గెలవలేని ప్రతిపక్ష పార్టీలు ఈసారి ఏకంగా ఏడు స్థానాలకు గానూ ఐదు స్థానాలలో వైసీపీ అభ్యర్థులను మట్టికరిపించి విజయం సాధించి కడప జిల్లాలో సునామి సృష్టించారు. కేవలం జగన్మోహన్ రెడ్డి ప్రాతినిధ్యం వహిస్తున్న పులివెందుల, బద్వేల్ ఎస్సీ నియోజకవర్గంలో మాత్రమే విజయం సాధించారు. పులివెందులలో వైఎస్ జగన్మోహన్ రెడ్డి 60 వేలు పైచిలుకు మెజార్టీతో విజయం సాధించగా, బద్వేలలో వైసిపి అభ్యర్థి డాక్టర్ సుధా దాదాపు పదివేల మెజార్టీతో విజయం సాధించారు.

8లో

# ఏపీలో కూటమి విజయం చారిత్రాత్మక అధ్యాయం

– రాజంపేట పార్లమెంట్ టిడిపి అధికార ప్రతినిధి ఆర్.జె.వెంకటేష్



మదనపల్లె,మేజర్ న్యూస్ : స్వర్ణాంధ్రప్రదేశ్ సాధనకు ఎన్నికల ఫలితాలే నిదర్శనమని తెలుగుదేశం పార్టీ రాజంపేట పార్లమెంట్ అధికార ప్రతినిది ఆర్.జె.వెంకటేష్ అన్నారు.మంగళవారం రాష్ట్ర వ్యాప్తంగా వెలువడిన ఫలితాలపై స్థానిక నిమ్మనపల్లి సర్కిల్ నందు గల పార్టీ కార్యాలయంలో పార్టీ శ్రేణులతో కలసి విజయోత్సవ సంబరాలు చేసుకున్నారు.ఇందులో భాగంగా కేక్ కట్ చేసి ఉమ్మడి పార్టీల విజయానికి సంకేతంగా పెద్దఎత్తున నినాదాలు చేసి మిఠాయిలు పంచిపెట్టారు. ఈ సందర్భంగా ఆర్.జె.వెంకటేష్ మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ చరిత్రలో నూతన అధ్యాయం ప్రారంభమైందని, కూటమి పార్టీ శ్రేణులు కష్టానికి ఫలితం టిడిపి,జనసేన,బీజేపీ పార్టీల విజయమని స్పష్టం చేశారు.తెలుగుదేశం పార్టీ చంద్రబాబు నాయుడు పాలనలో ఇంతటి గొప్ప ఫలితాలు సాధించడం ఇదే ప్రప్రథమన్నారు. వైయస్సార్సీపి దౌర్జన్యాలకు విసిగిపోయిన ప్రజలు ఓటుతో తీర్పిచ్చి వారిని ఇంటికి సాగనంపారని పేర్కొన్నారు. ఏపీలో ఉమ్మడి పార్టీల విజయం ప్రజా విజయమని కార్యకర్తల విజయమని నొక్కి వక్కానించారు.రాష్ట్రవ్యాప్తంగా ల్యాండ్ టైటిల్ యాక్టుకు వ్యతిరేకంగా ప్రజలంతా తీర్పు ఇచ్చారని స్పష్టం చేశారు.అప్పుల ఆంధ్రగా మార్చిన రాష్ట్రానికి నేటితో విముక్తి కలిగిందన్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో జనరంజక పాలనకు మద్దతు పలికి ఎన్డిఏ కూటమిని గెలిపించిన టిడిపి జనసేన బిజెపి పార్టీ నాయకులకు,కార్యకర్తలకు, ఓటర్లకు కృతజ్ఞతలు తెలిపారు. వైఎస్సార్సీపీలో ప్రముఖులుగా చలామనైన నాయకులు డిపాజిట్లు కోల్పోయిన పరిస్థితి తెచ్చుకున్నారని,ప్రతిపక్ష హెూదా కూడా దూరమయ్యే పరిస్థితి నెలకొందన్నారు. విజయోత్సాహంతో ఉన్న కూటమి శ్రేణులు సంయ మనం పాటించాలని సూచించారు. కార్యక్రమంలో మైనార్టీ నాయకులు అన్వర్ బాషా, మహిళా నాయకురాలు విజయమ్మ పాల్గొన్నారు.

# ఏపీలో టిడిపి, జనసేన, బీజేపీ కూటమి అఖండ విజయం

## లోకేష్ కొణిదల ఆధ్వర్యంలో మిన్నంటిని సంబరాలు



మదనపల్లె,మేజర్ న్యూస్ : ఏపీలో శాసనసభ,పార్లమెంట్ ఎన్నికల ఫలితాలలో టిడిపి, జనసేన, బీజేపీ కూటమి 165పైగా శాసనసభ,21పైగా ఎంపీ స్థానాల్లో అఖండ విజయం సాధించడంతో మంగళవారం మదనపల్లి పట్టణంలో టిడిపి ఎన్నారై విభాగం నాయకులు లోకేష్ కొణిదెల ఆధ్వర్యంలో సంబరాలు అంబరాన్నంటాయి. షాజహాన్ బాషా విజయకేతనం ఎగర వేయడం తో ఆనందం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా లోకేష్ కొణిదెల మాట్లాడుతూ మూడు పార్టీల నాయకులు,కార్యకర్తల సమిష్టి కృషితో ఇంతటి ఘనవిజయం సాధ్యమైందన్నారు. వైకాపా అరాచకాలకు ఏపీ ప్రజలు ఓటుతో సరైన సమాధానం ఇచ్చారన్నారు.ఇటు చంద్రబాబు నాయుడు సారధ్యంలో కేంద్రంలోని మోడీ సహకారంతో రాష్ట్రం అన్నిరంగాల్లో ముందంజ వేస్తుందని ధీమా వ్యక్తం చేశారు. ఇక ఏపీకి అన్నీ మంచి రోజులేనని వెల్లడించారు. ఇంతటి అఖండ విజయాన్ని అందించిన ఏపీ ప్రజలకు పేరు పేరునా కృతజ్ఞతలు తెలుపుతున్నామని, కూటమి అధికారంలోకి రావడానికి నిరంతరం శ్రమించిన మూడు పార్టీల శ్రేణులకు ధన్యవాదాలు తెలియ జేస్తున్నామన్నారు. కార్యక్రమంలో నవీన్ పెరవలి, నిరంజన్ నాని, రాజేష్, రాటకొండ, వంశీ నరసింహ, మహేష్, సాయి, జస్వంత్, గగన్ రాటకొండ పాల్గొన్నారు.

# కూటమి విజయం ఏపీ అభివృద్ధికి శుభసూచకం

## ఏబిసి ఫౌండేషన్ వ్యవస్థాపకులు డాక్టర్ అప్పినపల్లి భాస్కరాచారి



మదనపల్లె, మేజర్ న్యూస్ : ఏపీలో కూటమి విజయం రాష్ట్ర అభివృద్ధికి శుభ సూచకమని,ప్రజలు చారిత్రాత్మక తీర్పు నిచ్చారని ఏబిసి ఫౌండేషన్ వ్యవస్థాపకులు డాక్టర్ అప్పినపల్లి భాస్కరాచారి హర్షం వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా మంగళవారం ఆయన మాట్లాడుతూ మేధావులు, విద్యావంతులు, నిరుద్యోగులు, ఉద్యోగులు, వ్యాపారులు ఈసారి ఆలోచించి రాష్ట్ర భవిష్యత్తు కోసం ఓటు వేశారన్నారు.దీంతో టిడిపి, జనసేన, బిజెపి కూటమి రాష్ట్రంలో ఎన్నడూ లేని విధంగా అత్యధిక స్థానాల్లో చారిత్రాత్మక విజయం సాధించడం జరిగిందన్నారు. సంక్షేమ పథకాల కంటే అభివృద్ధికే ప్రజలు మొగ్గు చూపారనడానికి ఈ ఎన్నికల ఫలితాలే నిదర్శనమన్నారు. మదనపల్లి ఎమ్మెల్యేగా షాజహాన్ బాషా ఘనవిజయం సాధించడంతో నియో జక వర్గానికి మంచి రోజులు వస్తాయని పేర్కొన్నారు. ఏపీలో కూటమి వికసించడంతో కేంద్రంలోని బీజేపి ప్రభుత్వం సహకారంతో చంద్రబాబు నాయుడు రాష్ట్రాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో నడిపిస్తారని ఆయన ధీమా వ్యక్తం చేశారు. ఎన్నికలలో తమ ఓటు హక్కును చక్కగా వినియోగిం చుకుని ప్రజాస్వామ్యాన్ని కాపాడిన ప్రజలందరికీ కృతజ్ఞతలు తెలుపు కుంటున్నానన్నారు.

# పోలీసులతో తెలుగు తమ్ముళ్ల వాగ్వాదం



పులివెందుల టౌన్. మేజర్ న్యూస్: తెదేపా కూటమి కనీవిని ఎరుగని రీతిలో సార్వత్రిక ఎన్నికల్లో ఆఖండ విజయం సాధించడంతో నియోజకవర్గ తెదేపా నాయకులు భూమిరెడ్డి సాయిరెడ్డి, జిల్లా తెదేపా పార్లమెంటరీ కార్యదర్శి బొజ్జ మైసూరా రెడ్డిల ఆధ్వర్యంలో తెలుగు తమ్ముళ్లు మంగళవారం పులివెందుల పట్టణంలోని పూలంగళ్ళ సర్కిల్ వద్ద సంబరాలు చేయడానికి భారీగా తరలి వచ్చారు. పొట్టేలు కోస్తుండగా అర్బన్ సీఐ శంకర్ రెడ్డి తన సిబ్బందితో కలిసి వారిని అడ్డుకోవడంతో తెలుగు తమ్ముళ్లు ఘర్షణ పడ్డారు. పూలంగళ్ళ సర్కిల్ వద్ద చేరుకుని తెలుగు దేశం విజయం సాధించిన సందర్భంగా పొట్టేలు కోసి సంబరాలు చేసుకోవాలని చూడగా ఇక్కడ 144 సెక్షన్ అమలులో ఉంది కోయవద్దు అని పోలీసులు అడ్డుకున్నారు. అర్బన్ సీఐ శంకర్ రెడ్డి తెదేపా నాయకులను ఒప్పించి వెనుకకు పంపించారు. దీనితో తెలుగు తమ్ములు జై చంద్ర బాబు, జై తెలుగు దేశం, జై బీటెక్ రవి అంటూ నినాదాలు చేస్తూ వెనక్కి వెళ్ళిపోయారు. అక్కడ నుంచి శాసనమండలి సభ్యుడు రాంగోపాల్ రెడ్డి నివాసం సమీపంలో పొట్టేలును కోసి చంద్రబాబు చిత్రపటానికి రక్తాభిషేకం చేశారు.

# షాజహాన్ బాషా గెలుపుతో పార్టీ శ్రేణుల్లో సరికొత్త ఉత్సాహం

## జూనియర్ ఎన్టీఆర్ ఫ్యాన్స్ అసోసియేషన్ అధ్యక్షులు రాజేష్



మదనపల్లె, మేజర్ న్యూస్ : ఎన్డిఏ కూటమితో పాటు టిడిపి అభ్యర్థి షాజహాన్ బాషా విజయంతో అభిమానులు నాయకత్వంలో సంబరాలు మిన్నంటా యి. మంగళవారం మదనపల్లి పట్టణం స్థానిక శేష్ మహల్ థియేటర్ వద్ద రాష్ట్ర వ్యాప్తంగా తెలుగుదేశం బిజెపి జనసేన పార్టీల కూటమి ఘన విజయం సాధించడంతో పాటు మదనపల్లెలోనూ తెలుగు దేశం పార్టీ విజయం సాధించడం పట్ల కేక్ కట్ చేసి విజయోత్సవ వేడుకలు చేసుకున్నారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ కూటమి అభ్యర్థి విజయానికి కృషి చేసిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు చెబుతూ నినాదాలు చేశారు. వైఎస్ఆర్సిపి ప్రజావ్యతిరేక పాలనకు ఓటర్లు గుణపాఠం చెప్పారన్నారు. ప్రజలిచ్చిన ఈ విజయం ఆంధ్రప్రదేశ్ చరిత్రలో సువర్ణ అధ్యయమన్నారు. చంద్రబాబు నాయుడు పాలనలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి మంచి రోజులు రానున్నాయన్నారు. ప్రధాని మోదీ, జనసేన అధినేత పవన్ కళ్యాణ్‌తో కలిసి చంద్రబాబు నాయుడు రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో అగ్ర భాగాన నిలుపు తారని విశ్వాసం వ్యక్తం చేశారు. ఎన్డిఏ పాలనలో నిరుద్యోగులకు ఉజ్వల భవిష్యత్తు ఉంటుందని తెలిపారు. ఎపిలో త్వరలోనే ప్రజారంజక పాలన ప్రారంభం కానున్నదన్నారు. కార్యక్రమంలో జూనియర్ ఎన్టీఆర్ ఫ్యాన్స్ అసోసియేషన్ అధ్యక్షులు రాజేష్, రవి,ఖాదర్,మునిరాజా,షోయబ్, శ్రీనివాసులు పాల్గొన్నారు.

# కౌంటింగ్ సెంటర్‌ను పర్యవేక్షించిన జెబిఎన్‌పి అభ్యర్థి దాసరి రవిశంకర్



కడప సిటి మేజర్ న్యూస్: గత నెలలో జరిగిన సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో సోమవారం కడప లోగత 4న కౌంటింగ్ జరిగింది సెంటర్‌ను జై భారత్ నేషనల్ పార్టీ పులివెందుల అభ్యర్థి దాసరి రవిశంకర్ పర్యవేక్షిం చారు కౌంటింగ్ ప్రక్రియను పరిశీలించారు ఫలితాలు పూర్తిగా వెలువడేంత వరకు ఆయన కౌంటింగ్ కేంద్రంలో ఉన్నారు ఈ సందర్భంగా రవిశంకర్ మీడియాతో మాట్లాడుతూ ప్రజలు ఇచ్చిన తీర్పును శిరసా వహిస్తామని చెప్పారు గెలిచిన కూటమి అభ్యర్థులు ముఖ్య మంత్రి కాబోతున్న చంద్రబాబుకు పీఠాపురంలో అత్యధిక మెజారిటీతో విజయం సాధించిన జనసేనాని పవన్ కళ్యాణ్ కు మంగళ గిరి భారీ మెజార్టీతో గెలిచిన లోకేష్ కు బిజెపి రాష్ట్ర అధ్యక్షురాలు దగ్గుబాటి పురంధేశ్వరికి ఆయన శుభాకాంక్షలు తెలిపారు భవిష్యత్తులో తమ పార్టీ ఆధ్వర్యంలో ప్రజాసమస్యలపై పోరాడుతామని చెప్పారు నియోజకవర్గ ప్రజలకు ఏమి అవసరం వాటిపై పోరాడు తామని చెప్పారు తనకు ఓట్లు వేసి మద్దతు తెలిపిన ప్రతిఒక్కరికీ రవిశంకర్ కృతజ్ఞతలు తెలిపారు

# ఇది ప్రజల విజయం : దుద్యాల అనిత దీప్తి



రైల్వే కోడూరు మేజర్ న్యూస్. తెలుగుదేశం పార్టీ జాతీయ నాయకూలు అసెంబ్లీలో వైయస్సార్సీపి సైకోలు ఆయన సతీమణి భువనేశ్వరుని అసెంబ్లీలో దుర్భాషలు ఆడిన సమయంలో మా నాయకుడు అసెంబ్లీలో మళ్లీ ముఖ్యమంత్రి గానే అడుగు పెడతనని ప్రతిజ్ఞ చేసినపుడు నేను కూడా ఆవేదనకు లోనై ఈ ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి రాక్షసుపాలనను అంతంచేసి మళ్లీ మా నాయకుడు నారా చంద్రబాబునాయుడుని ముఖ్యమంత్రి అయ్యే వరకు తెలుగుదేశం పార్టీ విజయం కోసం నా ప్రభుత్వ ఉద్యోగానికి కూడా రాజీనామా చేయడం జరిగినది. ఈరోజు మా నాయకుడు చేసిన ప్ర తిజ్ఞను నేను విజయం కోసం చేసిన కష్టానికి ఫలితం వచ్చినది. నారా చంద్రబాబు నాయుడుని మళ్లీ ముఖ్యమంత్రిని చేసిన ఆంధ్రప్రదేశ్ ప్రజలకు ముఖ్యంగా కడపజిల్లా రైల్వేకోడూరు లోని నియోజకవర్గంలో గత 20 సంవత్సర ల వైఎస్ఆర్సిపి పార్టీ నీ ఓడించిన ముక్కా రుపానందరెడ్డి గారి నాయకత్వంలో ఎమ్మెల్యే గా అరవ శ్రీధర్ గారిని గెలిపించిన రైల్వేకోడూరు నియోజికవర్గం అన్ని సామాజిక వర్గాల ప్రజలకు పేరు పేరున కృతజ్ఞతలు తెలియజేయు చున్నాను. అనిత దీప్తి తెలిపారు.

# కడప కౌంటింగ్ కేంద్రంలో సిబ్బందికి సూచనలిస్తున్న కలెక్టర్ విజయ్ రామరాజు





















## జనసేన అభ్యర్థి గెలుపులో చిట్వేలి మండల యువ నాయకుల పాత్ర అద్భుతం



చిట్వేలి మేజర్ న్యూస్ అన్నమయ్య జిల్లా చిట్వేలి మండలం సాధారణ ఎన్నికలలో ప్రజలు స్పష్టమైన తీర్పు ఇచ్చి ఉమ్మడి కూటమికి అకాండ మెజారిటీ ఇవ్వడంతో మండల ప్రజలు హర్షతీరేఖలు వ్యక్తం చేశారు ముఖ్యం గా చిట్వేలి మండలంలో గత ఎన్నడూ లేని విధంగా వైసీపీలో తలబండిన రాజకీయ నాయకులు ఉన్నప్పటికీ రాజకీయ అనుభవంతో యువ నాయకులు మండలంలో భారీ మెజారిటీ రావడానికి కారకులయ్యారు ముఖ్యంగా రాజు గుంట సర్పంచ్ గుత్తి నరసింహ ఎంపీటీసీ నాగార్జున కృషి చాలా ఉందని చెప్పవచ్చు వారు రాజ్ కుంటలోనే కాకుండా అనేక గ్రామాల లో కార్యకర్తలను ఉత్సాహపరుస్తూ వారు తీసుకుంటున్న నిర్ణయాలు రాజకీయ అనుభవం కలిగిన వారు కూడా సాధించలేని విధంగా 20 సంవత్సరాల చరిత్రను తిరగ రాయడం జరిగింది అలాగే తెలుగుదేశం పార్టీ యువత రాష్ట్ర ఉపాధ్యక్షులు కూడా భారీ మెజార్టీ రావడానికి మూల కారణంగా చెప్పవచ్చు అభ్యర్థి ఎవరైనా సరే పార్టీ నిర్ణయించిన వారికి కచ్చితంగా మెజారిటీ తెప్పించాలని ఆయన చేసిన కృషి కూడా మెజారిటీ రావడానికి ఒక కారణంగా మనం చెప్పవచ్చు అలాగే జనసేన పార్టీకి సంబంధించి మాదాసునరసింహ లాంటి యువ నాయకులు అందరూ కూడా ఒకే తాటిపైకి రావడం 20 సంవత్సరాల పైబడి అనుభవం ఉన్న రాజకీయ నాయకులు కూడా వీరు తీసుకున్న నిర్ణయాలకు ఏమీ చేయలేక చూస్తుండి పోవాల్సి వచ్చింది

## మదనపల్లి శాసనసభ్యులు షాజహాన్ బాషా విజయదరహాసం




మదనపల్లె,మేజర్ న్యూస్ : మదనపల్లి శాసనసభ్యులుగా షాజహాన్ బాషా ఎన్నికైయ్యారు.ఫలితాలు వెలువడిన అనంతరం విజయం సాధించిన తరువాత కౌంటింగ్ హల్ నుండి వెలుపలకు వస్తున్న సందర్భంగా తమ అభిమాన నాయకుడికి నాయకులు, అభిమానులు ఘనంగా స్వాగతం పలికారు. మదనపల్లి నియోజకవర్గ తెలుగుదేశం కుటుంబ సభ్యులు అభిమానులు రాయచోటి వద్ద ఘన స్వాగతం పలికి శుభాకాంక్షలు తెలియజేశారు. మంగళవారం ఈ సందర్భంగా షాజహాన్ బాషా స్పందిస్తూ తన విజయానికి సహకారం అందించిన నియోజకవర్గ ప్రజలకు,ఉమ్మడి పార్టీల నాయకులు, కార్యకర్తలకు, అభిమానులకు కృతజ్ఞతలు చెప్పారు.పార్టీ అధినేత చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు నియోజకవర్గం ప్రజలకు అందుబాటులో ఉంటూ ఎన్నికల్లో ఇచ్చిన హామీలను అమలు చేయడంతో నియోజకవర్గం సమగ్ర అభివృద్ధి శక్తివంచన లేకుండా కృషి చేస్తామన్నారు. మదనపల్లి నియోజకవర్గంలో తెలుగుదేశం విజయంలో క్రియాశీలక పాత్ర పోషించిన ప్రతి ఒక్కరికి పేరుపేరునా ధన్యవాదములు తెలిపారు.ఇదిలా ఉండగా మదనపల్లి పట్టణంలోని షాజహాన్ బాషా ఇంటి వద్ద పండుగ వాతావరణం నెలకొంది.శ్రీరామ రామాంజనేయులు,నాదెళ్ల విద్యాసాగర్, బెల్లెరెడ్డి ప్రసాద్, నాగూర్ వలి, షంషీర్, బీదం గురునాథ్ యాదవ్ (చిప్పిలి), జీవీ నాయుడు, పూలకుంట్ల హరిబాబు ఆయనకు స్వాగతం పలికారు.

## అభివృద్ధికి పట్టం కట్టిన ప్రజలు

### టిడిపి నేత పుత్త బాబు



సిద్ధవటం, మేజర్ న్యూస్ దేశవ్యాప్తంగా జరిగిన ఎన్నికల్లో ఎన్డీఏ కూటమి అటు కేంద్రంలో ఇటు రాష్ట్రంలో మంగళవారం జరిగిన ఫలితాల వెల్లడిలో పూర్తి మెజార్టీ రావడం ప్రజా ఘనవిజయమని సిద్ధవటం మండలం ఉప్పరపల్లి తెలుగుదేశం పార్టీ నేత బాబు అన్నారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైసీపీ ప్రభుత్వంలో నవరత్నాలు అంటూ నవ మోసాలు చేసి ప్రజలపై విపరీతంగా అధిక భారం నిత్యావసర వస్తువులు పెంచి పేద బలహీన వర్గాల కుటుంబాలు సర్వ నాశనం అయిపోయాయని గ్రామాలు అభివృద్ధి చెందలేదని రాష్ట్రం అభివృద్ధి చెందాలంటే చంద్రబాబు నాయుడుకే సాధ్యమని ప్రజలు అభివృద్ధికి పట్టం కట్టారని ఆయన అన్నారు.

## తెలుగుదేశం పార్టీ శ్రేణుల సంబరాలు

పెండ్లిమర్రి మేజర్ న్యూస్ : తెలుగుదేశం పార్టీ అసెంబ్లీ మరియు లోక్ సభ ఎన్నికల్లో ఘన విజయం సాధించడంతో నాయకులు కార్యకర్తలు ఆనందం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా స్వీట్లు పంపిణీ చేస్తూ ఒకరికి ఒకరు శుభాకాంక్షలు తెలుపు కున్నారు. వెల్లటూరు గ్రామంలో బొడ్డు గంగమ్మ మరియు చెన్నకేశవ స్వామి ఆలయంలో 101 టెంకాయలు కొట్టి మొక్కును తీర్చుకున్నారు. కమలాపురం ఎమ్మెల్యేగా గెలిచిన పుత్త చైతన్య రెడ్డిని కలిసి మండల నాయకులు శుభాకాంక్షలు తెలిపారు. వైసీపీకి కంచుకోటగా ఉన్న పెండ్లిమర్రి మండలంలో ఈసారి గండిపడడంతో వైసీపీ శ్రేణులు కంగు తిన్నాయి.

# సార్వత్రిక ఎన్నికల కౌంటింగ్ దృశ్యాలు




జమ్మలమడుగులో ఓట్లు లెక్కింపు చేస్తున్న అధికారులు






పోస్టల్ ఓట్లు లెక్కింపు చేస్తున్న అధికారులు




కమలాపురంలో ఓట్లు లెక్కింపు చేస్తున్న అధికారులు




కడప కేంద్రంలో ఓట్లు లెక్కింపు పరిశీలిస్తున్న దృశ్యం

# పోస్టల్ బ్యాలెట్ కౌంటింగ్ కేంద్రంలోని దృశ్యమాలిక







## ఎంపీ ఎమ్మెల్యేల గెలుపుపై సూర్యదినపత్రిక చెప్పింది నిజమైంది




పీలేరు మేజర్ న్యూస్ రాజంపేట రాజంపేట వైఎస్ఆర్సిపి ఎంపీ అభ్యర్థి పెద్దిరెడ్డి వెంకట మిథున్ రెడ్డి పీలేరు టిడిపి ఎమ్మెల్యేఅభ్యర్థి నల్లారి కిషోర్ కుమార్ రెడ్డి లో విజయం ఖాయమని నేటి దినపత్రిక సూర్య రాసిన వార్త అక్షరాల నిజమైనది. ముచ్చటగా మూడోసారి ఎంపీగా గెలవనున్న మిథున్ రెడ్డి అనే వార్త గత నెల 20వ తేదీన ఎంపీ మిథున్ రెడ్డి ఎంపీ మిథున్ రెడ్డి మళ్ళీ గెలిచే అవకాశాలు ఉన్నాయని గత నెల 28వ తేదీన మా సూర్య దినపత్రిక పేర్కొంది. నేడు జరిగిన ఎన్నికలలో 80 వేల మెజారిటీతో ఎంపీ మిథున్ రెడ్డి గెలుపొందారు. ఆయన గెలుపు పై రాజంపేట సెగ్మెంట్లోని రాజం పేట కోడూరు రాయచోటి పీలేరు మదనపల్లి తంబాలపల్లి నియోజకవర్గాల లోని రాజకీయ పరిస్థితులపై పరిశీలన చేసి పీలేరు మేజర్ న్యూస్ రాసింది. అదేవిధంగా పీలేరు నియోజకవర్గం టిడిపి అభ్యర్థి నల్లారి కిషోర్ కుమార్ రెడ్డి సుమారు 30వేల ఓట్ల మెజారిటీతో గెలుస్తారని గత నెల 29వ తేదీన రాసిం ది. కిషోర్ కుమార్రెడ్డి 2014లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి చింతల రామ చంద్రారెడ్డి పై పోటీ చేసి ఓటమి పొందారు. 2019లో వైఎస్ఆర్ సిపి అభ్యర్థి చింతల రామచంద్రారెడ్డి పైపోటీ చేసి కేవలం ఎనిమిది వేల ఓట్లు తో ఓడి పోయారు. నేడు జరిగిన ఓట్లు లెక్కింపులో 25081 ఓట్ల మెజారిటీతో చింతల రామచంద్రారెడ్డి పై గెలుపొందారు. ఇదే వార్త కిషోర్ కుమార్ రెడ్డి 30 వేల ఓట్ల తో గెలుస్తారని ఇదే వార్త సూర్య పాఠకులకు తెలిపింది. ఆయన గెలుపు పట్ల కార్యకర్తలు అభిమానులు పెద్ద ఎత్తునసంబరాలు జరుపు కున్నారు.

## షాజహాన్ బాషా ఘన విజయం

మదనపల్లె,మేజర్ న్యూస్ : అన్నమయ్య జిల్లా,మదనపల్లి నియోజకవర్గం ఎమ్మెల్యేగా ఉమ్మడి పార్టీల అభ్యర్థి షాజహాన్ బాషా ఘనవిజయం సాధించారు. దీంతో నియోజకవర్గంలోని తెలుగు తమ్ముళ్లు, జనసేన,బిజెపి నాయకులు సంబరాలలో మునిగిపోయారు.మదనపల్లె పట్టణంలోని ప్రధాన కూడళ్ల లో బాణసంచాలు కాల్చి,మిఠాయిలు పంచుకొని ఒకరికొకరు శుభాకాంక్షలు తెలుపుకున్నారు. మంగళవారం నీరుగట్టువారి పల్లెలో టిడిపి నాయకులు యర్రబల్లి వెంకటరమణారెడ్డి,బొమ్మిశెట్టి పురుషోత్తం, డ్యాన్స్ రెడ్డెప్ప,కంచర్ల మల్లికార్జున నాయుడు, బాలమాలి శేఖర్,బాలకృష్ణారెడ్డి, వేల్పుల వెంకటేష్ కేక్ కట్ చేసి సంబరాలు చేసుకున్నారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కూటమి విజయం ఏపీ చరిత్రలో సరికొత్త అధ్యాయమని వారు అభివర్ణించారు. మదనపల్లి ఎమ్మెల్యేగా విజయం సాధించిన షాజహాన్ బాషా రాష్ట్ర వ్యాప్తంగా ఎమ్మెల్యేలుగా గెలుపు బావుటా ఎగురవేసిన కూటమి అభ్యర్థులకు వారు శుభాకాంక్షలు తెలిపారు.

## విజయ దుందుభి మ్రోగించిన అరవ శ్రీధర్

### కింగ్ మేకర్ ముక్కా రూపానంద రెడ్డికే పట్టం కట్టిన ప్రజలు




రైల్వే కోడూర మేజర్ న్యూస్ రైల్వే కోడూరు నియోజకవర్గం లో దాదాపు 25 సంవత్సరాలు ఏకధాటిగా ఎమ్మెల్యేగా పనిచేసిన విశేష అనుభవం కలిగిన ఎమ్మెల్యే కొరముట్ల శ్రీనివాసులను, రైల్వే కోడూరు నియోజక వర్గం ముక్కవారి పల్లె గ్రామ నివాసి సర్పంచ్ స్థాయి నుండి ఎమ్మెల్యేగా ఎన్నికైన అరవ శ్రీధర్ మంగళవారం స్థానిక ఎన్నికల సమరంలో విజయ దుందుభి మ్రోగించి , రైల్వే కోడూరు నియోజకవర్గం ప్రజలు పట్టం కట్టారు. ముఖ్యంగా ఉమ్మడి అభ్యర్థిగా ఎంపికైన అరవ శ్రీధర్ ఓబులవారిపల్లె మండలం ముక్కవారిపల్లెలో ఆయన గురువు ప్రముఖ పారిశ్రామికవేత్త, ముక్క ఫౌండేషన్ అధినేత, ప్రస్తుత తెలుగు దేశం పార్టీ ఇన్చార్జి ముక్కా రూపానంద రెడ్డి అంచలంచలుగా ఎదిగి ఎమ్మెల్యే స్థాయికి ఎదిగారు. ఎట్టకేలకు జరిగిన సార్వత్రిక ఎన్నికలలో పూర్తిస్థాయిలో ముక్కారూపానంద రెడ్డి కుటుంబ సభ్యులు భారం వేసుకొని ఎర్రటి ఎండను సైతం లెక్కచేయకుండా పూర్తిస్థాయిలో ఎన్నికల పోరాటంలో నిర్విరామంగా పనిచేసే తమ అభ్యర్థిని విజయవం తంగా గెలిపించుకుని, రైల్వేకోడూరు నియోజకవర్గ ప్రజలకు పట్టం కట్టారు. ముక్క రూపానంద రెడ్డి కుటుంబం తెలుగుదేశం పార్టీలో చేరి తెలుగుదేశం పార్టీ అధినేత జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబునాయుడు ఆశీస్సులతో ఉమ్మడి అభ్యర్థిని నిల బెట్టి ఎట్టకేలకు 20 సంవత్సరాల విశేష అనుభవం కలిగిన ఎమ్మెల్యే కొరముట్ల శ్రీనివాసులను ఇటీవల జరిగిన ఎన్నికలలో ఆరవ శ్రీధర్ ను నిలబెట్టి ఎమ్మెల్యే కొరముట్ల శ్రీనివాసులను మట్టికరిపించారు. ఐదు మండలాలలో తిరుగులేని విజయ బావుట ఎగరవేసి ఎట్టకేలకు తాను నమ్ముకున్న అభ్యర్థిపై కోట్లాది రూపాయలు వెచ్చించి, ఎట్టకేలకు అభ్యర్థిని గెలిపించుకుని రైల్వే కోడూరు నియోజకవర్గ కింగ్ మేకర్గా ఆయన ఖాతాలో ఉమ్మడి అభ్యర్థిని గెలిపించుకున్నారు.

## పులివెందులలో కూటమి ఆధ్వర్యంలో భారీ ర్యాలీలు

### నియోజకవర్గ వ్యాప్తంగా టీడీపీ సంబరాలు



పులివెందుల టౌన్. మేజర్ న్యూస్: ఏపీ అసెంబ్లీకి, పార్లమెంట్ స్థానాలకు మే 13 తేది ఎన్నికల సంఘం రాష్ట్రంలో ఎన్నికలను నిర్వహించిన విషయం పాఠకులకు విధితమే, జూన్ నాలుగవ తేది మంగళవారం ఈసీ రాష్ట్ర అసెంబ్లీకి, పార్లమెంట్ స్థానాలకు ఎన్నికల ఓట్ల లెక్కింపు కార్యక్రమాన్ని చేపట్టింది. ఈ ఓట్ల లెక్కింపులో ఎవరు ఊహించని విధంగా అంచనాలకు మించి రాష్ట్రంలో ఎన్డీఏ కూటమి అలాగే దేశంలో ఎన్డీఏ కూటమి ఇదే దుందుభి మోగించింది. ఏపీలో తెలుగుదేశం, బీజేపీ, జనసేన కూటమి 164 సీట్లను కైవసం చేసుకొని రాష్ట్ర చరిత్రలో అతిపెద్ద పార్టీగా అవతరించింది. వైకాపా కేవలం 11 స్థానాల లో ఆధిక్యం లో కొనసాగుతూ ఉంది. ఇందులో ఇంకా కొన్ని సీట్లు వైకాపా కోల్పోయే అవకాశాలు ఉన్నట్లు స్పష్టంగా అర్థమవుతుంది. ఇదిలా ఉంటే రాష్ట్రంలో ఎన్డీఏ కూటమి విజయం సాధించడంతో మధ్యాహ్నం మూడు గంటల నుంచి పులివెందుల పట్టణంలో ఎన్డీఏ కూటమి ఆధ్వర్యంలో ర్యాలీలు, బాణాసంచా పేలుళ్ల పట్టణ పురవీధుల్లో సంబరాలు అంబరాన్ని అంటాయి. పూలంగళ్ళ కూడలి వద్దకు పెద్ద ఎత్తున టీడీపి నాయకులు చేరుకుని బాణాసంచా కాల్చి సంబరాలు చేసుకున్నారు. మధ్యాహ్నం వరకు పోలీసుల అదుపులో ఉన్న పట్టణం ఒక్కసారిగా టీడీపి శ్రేణులు బైకు ర్యాలీల తో పురవీధుల్లోకి రావడంతో పోలీసులు చేసేదేం లేక మౌనంగా ఉండిపోవాల్సి వచ్చింది.

## పులివెందుల స్ట్రాంగ్ రూము వద్ద కలెక్టర్, అధికారులు




## జమ్మలమడుగు అసెంబ్లీ బ్యాలెట్ కౌంటింగ్ కేంద్రాలు





# ఓట్ల లెక్కింపునకు పోలీసుల పటిష్ట బందోబస్తు ..

### జమ్మలమడుగులో కర్ఫ్యూతో నిర్మానుష్యంగా రహదారులు - ప్రజలు బయట తిరగకుండా పోలీసుల పహారా





జమ్మలమడుగు, మేజర్‌న్యూస్ : సార్వత్రిక ఎన్నికల ఓట్ల లెక్కింపు జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు జమ్మలమడుగున 144 సెక్షన్ మరియు కర్ఫ్యూ విధించినట్లు డిఎస్పి డాక్టర్ యశ్వంత్ తెలిపారు దీంతో జమ్మలమడుగు మున్సిపాలిటీ పరిధిలో ఎక్కడ ప్రజలు బయట తిరగకుండా స్థానిక పోలీసులు మరియు ప్రత్యేక పోలీసు బలగాలతో పటిష్ట బందోబస్తు నిర్వహించారు. జమ్మలమడుగు మున్సిపాలిటీలోకి గ్రామీణ ప్రాంతాల నుంచి మరియు చుట్టుపక్కల గ్రామాల నుంచి కూడా ప్రజలు ఎవ్వరో బయట తిరగకుండా పోలీసులు నిత్యం పహారా కాస్తున్నారు. జమ్మలమడుగు అర్బన్ సిఐ కరుణాకర్ రూరల్, రూరల్ సిఐ గోపాల్ రెడ్డి తమ మొబైల్ టీం లతో కలిసి అనునిత్యం పర్యవేక్షిస్తూ ఎక్కడ అవాంఛనీయ సంఘటనలు జరగకుండా బందోబస్తు నిర్వహిస్తున్నారు. అలాగే ఎస్ఐ సుబ్బారావు మరియు ఎస్ఐ కల్పనా పోలీస్ సిబ్బందితో కలిసి జమ్మలమడుగు మున్సిపాలిటీలో మరియు గ్రామీణ ప్రాంతాలలో నిత్యం పర్యటిస్తూ ఎక్కడ గుంపులు గుంపులుగా ప్రజలు ఇతర పార్టీల నాయకులు తిరగకుండా బందోబస్తు నిర్వహిస్తున్నారు. ఎన్నికల ఓట్ల లెక్కింపు సమాచారాన్ని ఎప్పటికప్పుడు సోషల్ మీడియా మాధ్యమాల్లో ప్రజలు చూసుకుంటున్నారు. ఏ పార్టీ నాయకులు గెలిచినా ఏ పార్టీ నాయకులు ఓడిన ప్రజలు సంయమనంతో ఉండాలని ఏలాంటి ఉద్రిక్తతకు పాల్పడవద్దని జమ్మలమడుగు డిఎస్పి డాక్టర్ యశ్వంత్ సూచించారు.

# పోలీసు వలయంలో పులివెందుల

## రింగ్ రోడ్డు దాటి ఎవరిని లోపలికి రానివ్వని పోలీసులు

పులివెందుల టౌన్. మేజర్‌న్యూస్: సార్వత్రిక ఎన్నికల కౌంటింగ్ ప్రారంభమైన మంగళవారం పులివెందుల పట్టణం పోలీసు వలయంలోకి వెళ్ళిపోయింది. పట్టణంలో దుకాణాలు, హోటల్లు, సినిమా హాళ్లు మూతపడ్డాయి. ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఉండేందుకు వీధుల్లో జనాలు తిరగకుండా భద్రతను కట్టుదిట్టం చేశారు. దీంతో పులివెందుల పట్టణం బోసిపోయిందనే చెప్పాలి. ఎప్పుడు జనసంచారంతో కలకలలాడే పులివెందుల ఒకసారిగా జనం లేక వెలవెలబోయింది. పట్టణంలో ఒక్క మెడికల్ షాపులు తప్ప ఏవి కూడా తెరవకపోవడంతో పట్టణ వీధులన్నీ బోసిపోయాయి. పులివెందుల పట్టణం రింగ్ రోడ్డు చుట్టూ పోలీసులు పదుల సంఖ్యలో ఉండి ఎవరిని కూడా పట్టణం లోపలికి వెళ్ళనివ్వలేదు. మరి అత్యవసరమైతే తప్ప లోపలికి వెళ్ళనివ్వడం లేదు. దీంతో పులివెందుల పట్టణమంతా ఒక్కసారిగా జన సంచారమే లేక నిశ్శబ్ద విప్లవాన్ని తలపించింది. ప్రజలు కానీ ఏ పార్టీ కార్యకర్తలు, నాయకులను కానీ పులివెందుల పట్టణంలోకి పోలీసులు రానివ్వలేదు. ఇక పోలీసు ఉన్నతాధికారులు పట్టణంలో 144 సెక్షన్ అమలు చేస్తున్నామని ఏ పార్టీకి చెందిన నాయకులు, కార్యకర్తలు అల్లర్లకు పాల్పడిన



కఠిన చర్యలు తీసుకుంటామని మైకులలో చెప్పి మరి అవగాహన కల్పిస్తున్నారు. ప్రజలకు ప్రశాంత వాతావరణ కల్పించాలని అందుకోసం ఎవరూ కూడా అల్లర్లకు పాల్పడవద్దని అల్లర్లకు పాల్పడి తమ భవిష్యత్తును చెడగొట్టుకోవద్దని పోలీసు ఉన్నతాధికారులు ప్రజలకు సూచించారు.

## గెలుపు సంబరాల్లో టిడిపి శ్రేణులు




వేంపల్లె, మేజర్‌న్యూస్: ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో 2024 సార్వత్రిక ఎన్నికల ఫలితాల్లో ఎన్డీఏ కూటమి గెలుపు నేపథ్యంలో టిడిపి శ్రేణులు సంబరాలు చేసుకున్నారు. మంగళవారం స్థానిక ఆ పార్టీ కార్యాలయంలో తెలుగుదేశం పార్టీ నాయకులు ఒకరికొకరు ఆలింగనం చేసుకుంటూ గెలుపు విజయోత్సవాన్ని పంచుకున్నారు. అలాగే టపాసులు, డప్పులతో ఆనందం వ్యక్తం చేశారు. చంద్రబాబు సారధ్యంలో జిల్లాతో పాటు రాష్ట్రం అభివృద్ధి బాటలో పయనిస్తుందన్నారు. చంద్రబాబును ముఖ్యమంత్రిగా పట్టం కట్టిన ప్రజలకు వారు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు మండల పరిశీలకుడు రఘునాథ్ రెడ్డి, ఎస్వీ జయరామిరెడ్డి, ఎన్ఎస్ దర్బార్, ఎస్పి జయచంద్రారెడ్డి, ఆర్వీ రమేష్, డివి సుబ్బారెడ్డి, పోతిరెడ్డి శివ, సింగారెడ్డి సూరి, డక్కారమేష్, మడక శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

## ఎన్డీఏ కూటమి విజయం పట్ల కలసపాడు మండల ప్రజల హర్షం





కలసపాడు మేజర్ న్యూస్: రాష్ట్రవ్యాప్తంగా జరిగిన సార్వత్రిక ఎన్నికలలో ఎన్నికల ప్రకటన మొదలుకొని ప్రచార పర్వం అభ్యర్థుల ఎంపిక ప్రచార హోరు ఓటింగ్ విధానం తో పాటు కౌంటింగ్ ప్రక్రియ ముగియడంతో రాష్ట్రంలో (తెలుగుదేశం పార్టీ,బిజెపి, జనసేన, పార్టీల కూటమి ఆధ్వర్యంలో ఎన్నికల సంగ్రామములోపోరాడి అత్యధిక అసెంబ్లీ సీట్లు కైవసం చేసుకున్న కూటమి అధికారంలోకి రావడం ఎంతో ప్రతిష్టాత్మక విజయమని అధికార పార్టీ వైసిపి ని మట్టి కరిపించి 165 అసెంబ్లీ స్థానాల్లో విజయం సాధించింది, గెలిచిన అభ్యర్థులను అభినందించారు.బద్వేలు అసెంబ్లీ నియోజక వర్గంలో సీటు సాధించలేక పోయినప్పటికీ జిల్లాలో అధిక స్థానాలు గెలుచుకుని అధికారంలోకి రావడం అభినంద నియమని,కలసపాడు మండల టిడిపి అధ్యక్షుడు వెంకట్రామిరెడ్డి మండల తెలుగు యువత, అధ్యక్షుడు కల్లూరి దుగ్గి రెడ్డి టీడీపీ యస్సీసెల్ జిల్లా కార్యదర్శి సత్యం తెలుగుదేశం మాజీ ఎంపీటీసీ రామసుబ్బయ్య తెలుగుదేశం మండల నాయకులు కార్యకర్తలు ప్రజలు యువకులు పేర్కొన్నారు.

## కూటమి విజయోత్సవ సంబరాలు




వేంపల్లె మేజర్‌న్యూస్: ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో కూటమి విజయం సాధించడంతో తెలుగుదేశం పార్టీ నాయకులు విజయోత్సవ సంబరాలు జరుపుకున్నారు. స్థానిక టిడిపి సీనియర్ నేత డివి సుబ్బారెడ్డి, పార్టీ శ్రేణులకు స్వీట్లు తినిపించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు ఆర్వీ రమేష్, కృష్ణారెడ్డి, ఎద్దుల కొండ్రాయుడు తదితరులు పాల్గొన్నారు.

## అవాంఛనీయ సంఘటనలకు పాల్పడవద్దు

### తొండూరు ఎస్.ఐ. లక్ష్మీనారాయణ



తొండూరు. మేజర్ న్యూస్: పులివెందుల నియోజకవర్గం లోని తొండూరు మండలంలో మంగళవారం పోలీసులు 144 సెక్షన్ అమలు చేశారు. సార్వత్రిక ఎన్నికల ఓట్ల లెక్కింపు దృష్ట్యా విధించిన 144 సెక్షన్ ను ఎవరైనా ఉల్లంఘిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్సై లక్ష్మీనారాయణ హెచ్చరించారు. మండలంలోని ఇనగలూరు గ్రామంలో మంగళవారం ఆయన పర్యటించారు. దుకాణాలను స్వచ్ఛందంగా మూసివేయాలని వ్యాపారులకు సూచించారు. ప్రజలు కూడా బహిరంగ ప్రదేశాల్లో గుమి కూడా వద్దని నివాస గృహాల వద్దనే ఉండాలని చెప్పారు. నిబంధనలకు విరుద్ధంగా ఎవరైనా వ్యవహరిస్తే కఠిన చర్యలు తప్పవని ఆయన హెచ్చరించారు. ఈ నిబంధనలు మండల వ్యాప్తంగా ఉంటాయని వీటిని ఎవరు కూడా అతిక్రమించవద్దని ఆయన పేర్కొన్నారు. ఎన్నికల ఫలితాలు ఎలా ఉన్నా కూడా ప్రజలు ఆయా పార్టీల కార్యకర్తలు, నాయకులు, ఎవరు కూడా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలకు పాల్పడకుండా ఉండాలని మండలంలో శాంతిభద్రతలు నెలకొల్పాలని ఆయన కోరారు.

## రాష్ట్రంలో టీడీపీ గెలుపుతో మాజీ ఎమ్మెల్యే ద్వారకనాథ్ రెడ్డి నివాసంలో సంబరాలు



రామాపురం మేజర్‌న్యూస్: రాష్ట్రంలో ఎన్డీఏ కూటమి అఖండ విజయం సాధించడంతో రామాపురం మండల కేంద్రంలోని మాజీ ఎమ్మెల్యే గడి కోట ద్వారకనాథ్ రెడ్డి నివాసంలో పార్టీ శ్రేణులు మాజీ ఎమ్మెల్యే గడికోట ద్వారకనాథ్ రెడ్డి గారిని కలసి శుభాకాంక్షలు తెలియచేసి ఆయనతోపాటు సంబరాలు చేసుకున్నారు. అనంతరం మాజీ ఎమ్మెల్యే ద్వారకనాథ్ రెడ్డి మాట్లాడుతూ ఈరోజు తెలుగుదేశం పార్టీ సాధించింది ప్రజా విజయం అని అన్నారు, రాయచోటి నియోజక వర్గంలోని టీడీపీ అభ్యర్థి రామ్ ప్రసాద్ రెడ్డి గెలుపుకు కృషి చేసిన ప్రతి ఒక్క కార్యకర్తకు శుభాకాంక్షలు తెలియచేశారు.

# ఎన్డీఏకూటమి విజయం సంబరాల జరిపిన టిడిపి నాయకులు





వీరబల్లి, మేజర్‌న్యూస్ : దేశవ్యాప్తంగా జరిగిన ఎన్నికల్లో ఎన్డీఏ కూటమి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఇటీవల జరిగిన అసెంబ్లీ ఎన్నికలలో అత్యధిక సీట్లు గెలిచి చరిత్ర సృష్టించాడని కనీసం ప్రతిపక్ష పార్టీకి కూడా అర్హత లేకుండా చేశాడని మండల టిడిపి నాయకుడు తాటికుంట్ల శ్రీధర్ రెడ్డి తెలిపారు. మంగళవారం వీరబల్లి మండల కేంద్రంలో ఆయన నివాసంలో స్థానిక టిడిపి నాయకులతో కలసి ఎన్నికల కౌంటింగ్ ప్రక్రియను తొలగించారు అనంతరం ఆయన మాట్లాడుతూ. ప్రజలు జగన్మోహన్ రెడ్డికి బుద్ధిచెప్పి చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రి కావాలనే కోరికతో ప్రజలందరూ ప్రజలే ముందుకు వచ్చి స్వయంగా ఓట్లు వేసి అత్యధిక సీట్లను గెలిపించారన్నారు. రాష్ట్రంలో ఎన్డీఏ కూటమి ఒక చరిత్రను తిరగరాసారన్నారు. ఊహించని రీతిలో ప్రజలు తీర్పు ఇచ్చారని వారి తీర్పును శిరసా వహించి అందరికీ కృతజ్ఞతలు తెలిపారు. పార్టీ కోసం కష్టపడిన ప్రతి నాయకులకు కార్యకర్తలకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ విజయోత్సవం మరుపురానిదన్నారు. ఈ సందర్భంగా ఈ ఆనందోత్సవాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి అభిమానులకు పంచిపెట్టారు. అదేవిధంగా తన నివాసంలో వచ్చిన అభిమానులందరికీ భోజనాలు ఏర్పాటు చేశారు ఈ కార్యక్రమంలో మండల టిడిపి నాయకులు తాటిగుట్ల సురేందర్ రెడ్డి , రెడ్డెప్ప రెడ్డి, టిడిపి నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## మండలంలో టిడిపి పార్టీకి మెజార్టీ

రాజుపాళెం, మేజర్‌న్యూస్ : ప్రొద్దుటూరు నియోజక వర్గం అసెంబ్లీ స్థానానికి మంగళవారం లెక్కించిన ఓట్ల ఫలితాల్లో మండలం అంతటికి కలిపి తెలుగుదేశం పార్టీకి 423 మెజార్టీ ఓట్లు లభించాయి వైసిపి పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి రాచమల్లు శివప్రసాద్ రెడ్డి పై టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి నంద్యాల వరదరాజుల రెడ్డి,22,739వేల అత్యధిక ఓట్ల మెజార్టీతో గెలుపొందారు. రాజుపాళెం మండలంలో మొత్తం25,146 ఓటర్లు ఉండగా అందులో 22, 859 వేలమంది తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు90.91 శాతం పోలింగ్ జరిగింది అందులో మండలానికి అంతటి కలిపి టిడిపికి1510 ఓట్లు మెజార్టీ లభించగా వైసీపీకి1087 లభించింది ఈ ఎన్నికల్లో తమ అభ్యర్థుల గెలుపు కోసం టిడిపి,వైసిపి పార్టీ నాయకులు,కార్యకర్తలు బాగా కష్టపడ్డారు.

## పులివెందులలో వైయస్ జగన్ గెలుపు



పులివెందుల టౌన్. మేజర్‌న్యూస్: మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి మంగళవారం వెలువడిన 2024 సార్వత్రిక ఎన్నికల ఫలితాలలో తన ప్రత్యర్థి పులివెందుల నియోజ కవర్గ టీడీపి ఎమ్మెల్యే అభ్యర్థి మారెడ్డి రవీంద్ర నాథ్ రెడ్డి (బీటెక్ రవి) పై 61 వేల 169 ఓట్లతో గెలుపొందారు. గత ఎన్నికల్లో 90 వేల పైచిలుకు ఓట్ల మెజారిటీతో గెలుపొందిన వైయస్ జగ న్మోహన్ రెడ్డి ఈ ఎన్నికల్లో దాదాపు 30 వేల పైచిలుకు మెజారిటీని కోల్పో వలసి వచ్చింది. టీడీపి ఎమ్మెల్యే అభ్యర్థి బీటెక్ రవి ఓటమిపాలైన వైసీపీ పార్టీకి ఇన్నాళ్లు కంచుకోటలా ఉన్న పులివెందుల నియోజకవర్గంలో వైయస్ జగన్మో హన్ రెడ్డిని ఢీకొని ఆయన మెజారిటీని అడ్డుకోవడంలో సఫలీకృతుడు అయ్యాడు అనడంలో ఎటువంటి సందేహం లేదు.

## రాంప్రసాద్ రెడ్డి విజయం పట్ల రామాపురం ప్రజలు హర్షం

రామాపురం మేజర్ న్యూస్: రాయచోటి తెలుగుదేశం పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి రాంప్రసాద్ రెడ్డి ఎమ్మెల్యేగా విజయం సాధించినందుకు రామపురం మండల ప్రజలు ఆనందోత్సవంతో హర్షం వ్యక్తం చేశారు. ఆయనకు ఆ పార్టీ నాయకులు కార్యకర్తలు ప్రజలు అభినందనలు కృతజ్ఞతలు తెలిపారు. అలాగే రాష్ట్రంలో చంద్రబాబు నాయుడు సారిద్యములో రాష్ట్రంలో ఎక్కువ సంఖ్యలో టిడిపి పార్టీ తరఫున ఎమ్మెల్యేలుగా గెలుపొందినందుకు ప్రజలు ఆనందం వ్యక్తం చేశారు.

## ఘనంగా ఆర్పీఐ నేత వెంకటస్వామి జన్మదిన వేడుకలు



కడప సిటి మేజర్ న్యూస్: రిపబ్లికన్ పార్టీ ఆఫ్ ఇండియా సౌత్ ఇండియా నేషనల్ వర్కింగ్ ప్రెసిడెంట్ డాక్టర్ ఎం వెంకట స్వామి 70 వ జన్మదిన వేడుకలు బెంగళూరులోని నాగసేన బుద్ధవిహార్ లోని మైదానంలో సోమవారం ఘనంగా జరిగినట్లు ఆ పార్టీ సౌత్ ఇండియా జనరల్ సెక్రటరీ నాగ దాసరి అజయ్ ప్రసన్న తెలిపారు డా వెంకట స్వామి నిస్వార్థ ప్రజాసేకుడని దళితులు , బడుగు బలహీనవ వర్గాల హక్కుల కోసం పోరాడుతున్న యోధుడని తెలిపారు ఈయన మరిన్ని ఉన్నత పదవులు పొందాలని, ఇలాంటి పుట్టిన రోజులు మరెన్నో జరుపుకోవాలని ఆకాంక్షించారు ఇందులో కేరళ, తమిళ నాడు, కర్నాటక, ఆంధ్ర, తెలంగాణ ప్రాంతాలకు చెందిన ఆ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొని వెంకట స్వామికి పుట్టిన రోజు శుభాకాంక్షలు తెలిపారు ఇందులో ఆ పార్టీ ఏపి స్టేట్ లీగల్ సెల్ చైర్మన్ వై రమేష్ బాబు, చిత్తూరు జిల్లా కు చెందిన స్టేట్ ఆర్గనైజింగ్ సెక్రటరీ తోట రవికుమార్,కడప నగర అధ్యక్షుడు నాగదాసరి గాంధీ తదితరులు పాల్గొన్నారు.

## అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పటిష్ట బందోబస్తు చేపట్టిన ఎస్.ఐ. నాగమురళి

కలసపాడు మేజర్‌న్యూస్: కలసపాడు మండల పరిధిలోని అన్ని గ్రామాలలో ప్రజలు ఎన్నికల కౌంటీగ్ ముగిచిన సందర్భంగా ఏ ఒక్కరు తగు జాగ్రత్తలు తీసుకోవాలని ఘర్షణల కు పాల్పడకుండా అల్లర్లు. చేయకుండా అన్ని గ్రామాలలో పోలీస్ సిబ్బంది ద్వారా పర్యవేక్షణ చేపట్టడం జరిగిందని మంగళ వారం కలసపాడు ఎస్సై నాగ మురళి తెలిపారు. మండలంలోని పలు గ్రామాలలో కౌంటింగ్ పూర్తయిన తర్వాత సంబరాలు చేసుకోవడం మద్యం మత్తులో ఇతరులపై ఘర్షణలకు దిగడం గ్రామ వీధులలో అల్లరి చేయడం , దూషించు కోవడం లాంటి చర్యలను ఉపేక్షించేది లేదని అన్నారు. ఈ నెల 6వ తేది వరకు ప్రతి ఒక్కరూ జాగ్రత్తగాఉండాలని ఎస్సై నాకు మురళి హెచ్చరించారు. . ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## నంద్యాల వరదరాజులరెడ్డి విజయం సాధించినందుకు మిఠాయిలు పంచుతున్న నందమూరి అభిమానులు



ప్రొద్దుటూరు, మేజర్‌న్యూస్ నియోజకవర్గం స్థానిక తెలుగుదేశంపార్టీ అభ్యర్థి పెద్దాయన నంద్యాల వరదరాజులరెడ్డి 22739 ఓట్లతో అఖండ విజయం సాధించి ఆరోసారి శాసనసభ్యులుగా గెలుపొందినందులకు, ఆంధ్ర రాష్ట్రంలో నారా చంద్రబాబునాయుడు ముఖ్యమంత్రిగా తెలుగుదేశం-జనసేన-బిజెపి కూటమి అధికారం చేపట్టబోతున్న శుభసందర్భంగా పట్టణ నందమూరి యువసేవాసమితి ఆధ్వర్యంలో సంబరాలు చేసుకుని ప్రజలందరికీ కృతజ్ఞతలు తెలుపుతూ స్థానిక శ్రీనివాసనగర్ లో మిఠాయిలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ కడప పార్లమెంటరీ మైనారిటీ సెల్ కార్యనిర్వాహక కార్యదర్శి టప్పా మహబుబ్ బాష, కడప పార్లమెంటరీ ఎస్సీ సెల్ కార్యనిర్వాహక కార్యదర్శి యమ్.మల్లికార్జున, కడపపార్లమెంటరీ ఎస్టీ సెల్ ప్రధానకార్యదర్శి నాసారి లక్ష్మీనరసింహా, నందమూరి యువసేవా సమితి కార్యదర్శులు జి.ఎస్.చాంద్ బాష, డా.మచ్చా నాగభూషణం(అఖండ), ఎస్.సురేష్ కుమార్, నాసారి హరీష్, చెన్నయ్య, శివరామ్, బాష, షరీఫ్, జి.విమల్, నందమూరి యువసేవాసమితి అధ్యక్షుడు గోమేధికమ్ సుదర్శన్ తదితరులు పాల్గొన్నారు.

## వైసీపీ నేత వాహనం పైన రాళ్ల దాడి




పులివెందుల టౌన్. మేజర్‌న్యూస్: పులివెందుల పట్టణంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకుని వాహనంపై గుర్తుతెలియ వ్యక్తులు రాళ్లతో దాడి చేయడం జరిగింది. వివరాల్లోకెళ్తే వైసీపీ నేత కంచర్ల వేణుగోపాల్ రెడ్డి పట్టణంలోని మారుతి బజార్‌లోని నివాసం ఉంటున్నాడు. వేణుగోపాల్ రెడ్డి తొండూరు మండలానికి చెందిన పాలూరు గ్రామం గోటూరు ఎంపీటీసీ వేణుగోపాల్ రెడ్డి వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీలో కీలకమైన వ్యక్తిగా ఉన్నారు. మంగళవారం సాయంత్రం ఎవరు గుర్తు తెలియని వ్యక్తులు పార్కింగ్ చేసి ఉన్న ఇన్నోవా వాహనంపై వెనుక భాగంలో బండ రాళ్లతో అద్దాలను పగలగొట్టడం జరిగింది. ఇది ఎవరైనా వ్యక్తిగతంగా కక్షలు పెట్టుకొని పగలకొట్టారా అన్న విషయం తెలియాల్సి ఉంది.


## టిడిపి శ్రేణుల్లో విజయోత్సవాలు



లక్కిరెడ్డిపల్లి, మేజర్ న్యూస్ 2024 సార్వత్రిక ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ కూటమి అత్యధిక మెజార్టీతో 166 స్థానాలు రాయచోటి నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ అభ్యర్థి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి విజయకేతనం ఎగుర వేయడంతో లక్కిరెడ్డిపల్లిలో తెలుగుదేశం పార్టీ కార్యకర్తల్లో సంబరాలు మిన్నంటాయి తెలుగుదేశం పార్టీ కార్యాలయం వద్ద మండల తెలుగుదేశం పార్టీ నాయకులు ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి బాణాసచాలు కాల్చి సంబరాలు చేసుకున్నారు కార్యక్రమంలో మండల నాయకులు అరిపుల్ల , జయచంద్రా రెడ్డి సుబ్బా రెడ్డి , డాక్టర్ షఫి నాయక్ రాజంపేట పార్లమెంట్ డాక్టర్ సెల్ ప్రధాన కార్యదర్శి వెంకటేశ్వర్లు మసూద్ పాల్గొన్నారు

# ప్రొద్దుటూరు పెద్దాయనదే ఘన విజయం

## - మెజారిటీ 22,739 - ఆరవ సారి ఎమ్మెల్యే పదవి
## - ప్రొద్దుటూరులో సంబరాలు



ప్రొద్దుటూరు,మేజర్‌న్యూస్: ప్రొద్దుటూరు పెద్దాయనగా పేరు పొందిన నంద్యాల వరద రాజుల రెడ్డికి ప్రొద్దుటూరు నియోజకవర్గం వశం అయింది. నంద్యాల వరదరాజుల రెడ్డికి ఇది ఆరవసారి శాసనసభ్యులుగా ఎన్నిక. 82 ఏళ్ల రాజకీయ కురువృద్ధుడు అయిన నంద్యాల వరదరాజుల రెడ్డి విజయంలో ఆయన కుటుంబం,అనుచరగణం తీవ్రంగా కష్టపడ్డారు. ఆయన అల్లుడు రామచంద్ర రెడ్డి రాజకీయ మంత్రిత్వము నిర్వహించారు. ఎక్కడ తమ ఓటర్లు ఉన్నారు.ఎక్కడ రాచమల్లు ఓటర్లు ఉన్నారు అనేది పసిగట్టి వారిని వరదరాజులు రెడ్డి వైపు మళ్లించేందుకు ఆయన చేసిన కృషి నిరూపమానం. వరదరాజుల రెడ్డి కుమారుడు కొండారెడ్డి తన తండ్రి విజయానికి సర్వం తానై అన్నట్లు ప్రచారంలో నిమగ్నమై పనిచేశారు. మున్సిపాలిటీ పరిధిలోని ప్రతి వార్డులో, నియోజకవర్గంలోని ప్రతి గ్రామంలో ఆయన తన తండ్రి తరఫున ప్రచారం నిర్వహించారు. విజయానికి దోహదపడ్డారు. మాజీ ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాద్ రెడ్డి విపరీత పోకడకు విసిగి తిరుగుబాటు చేసిన నాయకులలో కొత్తపల్లి సర్పంచ్ కొనిరెడ్డి శివచంద్రారెడ్డి ముఖ్యులు. ఆయన చంద్రబాబునాయుడు సమక్షంలో నంద్యాల వరద రాజుల రెడ్డి ఆధ్వర్యంలో తెలుగుదేశం పార్టీ తీర్థం తీసుకున్నారు. ఆయన తన పూర్తి మద్దతు వరదరాజుల రెడ్డికి అందజేశారు.టిడిపి బీసీ నాయకులు చల్లా రాజగోపాల్ యాదవ్ రాజుపాలెం మండలం, ప్రొద్దుటూరు నియోజకవర్గం లోని అందరు యాదవ కులస్తులను కలిసి బీసీల సంక్షేమానికి తెలుగుదేశం పార్టీ కట్టుబడి ఉందనీ, తెలుగుదేశం పార్టీని ఆ పార్టీ అభ్యర్థి నంద్యాల వరదరాజుల రెడ్డిని గెలిపించాలని తీవ్రంగా ప్రచారం చేశారు. అలాగే మాజీ మునిసిపల్ వైస్ చైర్మన్ ముక్తియార్, మాజీ డైరెక్టర్ కామిశెట్టి బాబు,లాయర్ ఈ.వి. సుధాకర్ రెడ్డి, మాజీ మండలాధ్యక్షుడు నంద్యాల రాఘవరెడ్డి అందరూ నంద్యాల వరద రాజు రెడ్డి విజయానికి తమ శాయశక్తులు ఒడ్డి పోరాడారు. అవినీతి ధనంతో తాము గెలవగలమని భావించిన రాచమల్లు శివప్రసాద్ రెడ్డికి నంద్యాల వరదరాజుల రెడ్డితో ఎన్నికల్లో తీవ్రత ప్రతిఘటన ఎదురైంది.కౌంటింగ్ సమయంలో తన ఓటమి తప్పదని గ్రహించి కౌంటింగ్ మధ్యలోనే ఇంటికి వెళ్ళిపోయారు.22,739 ఓట్ల మెజారిటీతో నియోజకవర్గానికి ప్రాతినిధ్యం వహించేందుకు పెద్దాయన వరదరాజుల రెడ్డి నవ యువ కుడిలా ఉత్సాహంగా ఉన్నారు.




కమలాపురం గెలుపొందిన కమలాపురం అసెంబ్లీ నియోజకవర్గ తెదేపా అభ్యర్థి పుత్తా కృష్ణ చైతన్య కుమార్ రెడ్డికి.. డిక్లరేషన్ ఫారాన్ని అందజేస్తున్న కమలాపురం రిటర్నింగ్ అధికారి జి.గణేష్ కుమార్



మైదుకూరు అసెంబ్లీ నియోజకవర్గ తెదేపా అభ్యర్థిగా గెలుపొందిన పుట్టా సుధాకర్ యాదవ్‌కు డిక్లరేషన్ ఫారాన్ని అందజేస్తున్న మైదుకూరు రిటర్నింగ్ అధికారి చంద్ర మోహన్

# కమలాపురంలో రెపరెపలాడిన పసుప జెండా

కమలాపురం, మేజర్‌న్యూస్: ఈ రోజు వెలువడిన అసెంబ్లీ ఎన్నికల ఫలితాలలో కమలాపురంలో టి.డి.పి అభ్యర్ధి పుత్తా చైతన్య రెడ్డి సమీప వైసిపి అభ్యర్ధి రవీంధ్రనాదరెడ్డిపై ఘన విజయం సాధించారు. 20 సంవత్సరాల తరువాత కమలాపురం నియోజకవర్గంలో తెలుగుదేశం పార్టీ విజయం సాధించింది. ఈ విజయం వెనుక తండ్రి పుత్తా నరసింహా రెడ్డి, నాయకులు, కార్యకర్తలు ఎంతగానో కృషి చేశారు. 2 సార్లు సిట్టింగ్ ఎమ్యెల్యేగా ఉన్న సాక్షాత్తు వై.ఎస్.జగన్మోహన్ రెడ్డి సొంత మామ పి.రవీంద్రనాథ్ రెడ్డి పైన గెలుపుతో కమలాపురం నియోజకవర్గంలో వైసిపి రెక్కలు విరిగిపోయి కకావికలమైనాయి. పెద్దచెప్పలి టిడిపి నాయకుడు ఓ.రవీంద్రనాథ్ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలో అవినీతి తాండవించడం, ఇసుకమాఫియా, మందు మాఫియాలు రెచ్చిపోవడం, నిత్యావసరవస్తువుల ధరలు ఆకాశానికి ఎగబాకడంతో తీవ్ర నిరాశలో ఉన్న ప్రజలు వైసిపికి తగిన బుద్ధి చెప్పారని ఆయన అన్నారు. నియోజకవర్గ ప్రజలకు శుభాకాంక్షలు తెలుపుతూ, స్వీట్లు పంచుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో టిడిపి శ్రేణులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



# కూటమి దెబ్బ
## వైకాపా అబ్బా

మొదటిపేజీ తరువాయి

ఇక ప్రొద్దుటూరులో వైసీపీ అభ్యర్థి రాచమల్లు శివప్రసాద్ రెడ్డి పై ఆయన గురువు నంద్యాల వరదరాజుల రెడ్డి దాదాపు 20 వేల పైచిలుకు ఓట్లతో విజయం సాధించి, తన సీనియార్టీని రాజకీయ చతురతను చాటుకున్నారు. మైదుకూరు నియోజకవర్గంలో సీనియర్ ఎమ్మెల్యే రఘురామిరెడ్డి పై టిడిపి అభ్యర్థి పుట్టా సుధాకర్ యాదవ్ 20000 పైతీలుకు మెజార్టీతో విజయం సాధించారు. అలాగే జమ్మలమడుగులో వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థి సుధీర్ రెడ్డి పై బిజెపి అభ్యర్థి ఆదినారాయణ రెడ్డి ఘన విజయం సాధించారు. కమలాపురంలో వైఎస్ జగన్ మేనమామ రవీంద్రనాథ్ రెడ్డి పై యువ నాయకుడు పుత్తా చైతన్య రెడ్డి ఘనవిజయం సాధించారు. ఇక కడప జిల్లా కేంద్రంలో డిప్యూటీ సీఎం కడప రెడ్డమ్మగా పేరుగాంచిన రెడ్డప్ప గారి మాధవి రెడ్డి ముచెమటలు పట్టిస్తూ ఘన విజయం సాధించి కడపలో రెండవసారి మైనార్టీ యేతర ఎమ్మెల్యేగా రికార్డు సృష్టించారు. చెప్పినట్లే వైకాపా కంచుకోటలను బద్దలు కొడతామని ఓటమి అగ్ర నాయకులు చంద్రబాబు, పవన్ కళ్యాణ్, బిజెపి నాయకులు కలిసికట్టుగా పనిచేసి వైసీపీ కంచు కోటలో కూడా ఫ్యాన్ రెక్కలు తిరగకుండా నిరిచేశారు. ఇక రాజంపేట పార్లమెంటు స్థానాన్ని పెద్దిరెడ్డి మిథున్ రెడ్డి, కడప పార్లమెంటు స్థానాన్ని అవినాష్ రెడ్డి అతి తక్కువ మెజార్టీతో కైవసం చేసుకున్నారు. మొత్తానికి 2024 ఎన్నికల్లో కూటమి దెబ్బకు వైసీపీ అబ్బా అనే పరిస్థితి ఏర్పడింది. ఇక రాబోయే చరిత్రలో కూడా ఇలాంటి విజయం దక్కుతుందో లేదో తెలియదు కానీ కనీసం ప్రతిపక్ష హోదాకు కూడా వైసిపి నోచుకోకపోవడం చూస్తుంటే ఇంతకన్నా దారుణ ఓటమి మరొకటి ఉండదని పలువురు వ్యాఖ్యానిస్తున్నారు.



కడప అసెంబ్లీ నియోజకవర్గ టిడిపి అభ్యర్థిగా గెలుపొందిన రెడ్డప్పరెడ్డి మాధవి రెడ్డికి డిక్లరేషన్ ఫారాన్ని అందజేస్తున్న కడప రిటర్నింగ్ అధికారి



జమ్మలమడుగు అసెంబ్లీ నియోజకవర్గ బిజెపి అభ్యర్థిగా గెలుపొందిన చడిపిరాళ్ల ఆదినారాయణ రెడ్డికి డిక్లరేషన్ ఫారాన్ని అందజేస్తున్న జమ్మలమడుగు రిటర్నింగ్ అధికారి శ్రీనివాసులు

# ముక్కా వ్యూహం.. వైసిపి కకావికలం

మొదటిపేజీ తరువాయి

ౖరైల్వే కోడూరు అభ్యర్థిగా టికెట్ తెచ్చుకొని జూన్ 4న వెలువడిన ఫలితాలలో నాలుగు సర్లు ఎమ్మెల్యేగా గెలిచిన వైకాపా అభ్యర్థి కొరముట్ల శ్రీనివాసులను దాదాపు 11 వల మెజార్టీతో మట్టి కరిపించి దాదాపు 20 ఏళ్లుగా వైసిపి కంచుకోటగా ఉన్న రైల్వే కోడూరుని బద్దలు కొట్టి తన సత్తా ఏంటో ముక్కా రూపానంద రెడ్డి నిరూపిం చుకున్నారు. ఎన్నికలు మొదలైనప్పటినుండి అభ్యర్థిని ప్రకటించినప్పటి నుండి కుటుంబంలోని ప్రతి సభ్యుడు ఎండనక ,వాననక రేయింబవళ్లు ప్రచారం నిర్వహిస్తూ ఎక్కడికక్కడ గెలుపుకు బాటలు వేసుకుని, తమ వ్యక్తిగత ప్రతిష్టగా ఈ ఎన్నికలు తీసుకోవడంతో నేడు అరవ శ్రీధర్ రైల్వే కోడూరు ఎమ్మెల్యేగా జనసేన తరఫున విజయం సాధించారు. ఆయన విజయం సాధించారు అనడం కంటే ముక్కా కుటుంబం ఆయన విజయానికి బాటలు వేసి వ్యక్తిగత ప్రతిష్టగా తీసుకొని పనిచేయడం వల్లే విజయం దక్కిందని పలువురు వ్యాఖ్యానిస్తున్నారు. మరి చిత్తశుద్ధి, సేవా తత్వం, నాయకత్వం ఉన్న వారు కసిగా పనిచేస్తే కొండలైన బద్దలు అవుతాయని మరోసారి ముక్కారూపానందరెడ్డి నిరూపించారు.

### సర్పంచ్ చేతిలో ప్రభుత్వ విప్ ఓటమి

రైల్వే కోడూరు నియోజకవర్గం, ఓబుల వారి పల్లి మండలం, ముక్క వారి పల్లి సర్పంచ్ గా ఉన్న అరవ శ్రీధర్ ను జనసేన అభ్యర్థిగా బరిలోకి దించి నాలుగు సార్లు ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ గా పని చేసిన కొరముట్ల శ్రీనివాసులను దారుణంగా ఓడించడంతో ఒక సర్పంచ్ నిలబెట్టి ఇన్నిసార్లు ఎమ్మెల్యేగా పనిచేసిన వ్యక్తిని ఓడించిన ఘనత ముక్కారూపానంద రెడ్డి కే చెందుతుంది. మరి వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ రైల్వే కోడూరు నియోజవర్గంలో తమ బలాన్ని ఎక్కువగా అంచనా వేసుకుని బొక్క బోర్లా పడింది అన్నది ముమ్మాటికి సత్యం. రెడ్డి కమ్యూనిటీని అడ్డం పెట్టుకొని అనేకమార్లు రైల్వే కోడూరులో విజయం సాధించిన వైసీపీ పార్టీకి అదే రెడ్డి కమ్యూనిటీకి చెందిన టిడిపి ఇన్చార్జ్ ఎన్నికల్లో మాత్రం భారీ షాక్ ఇచ్చారు. మరి ఈ షాక్ నుండి తేలుకునేందుకు వైసీపీకి ఎంతకాలం పడుతుందో తెలియదు.

### అడుగడుగున బ్రహ్మరథం

రైల్వే కోడూరు నియోజకవర్గంలో విజయ డంకా మోగించుకొని తిరుగు ప్రయాణంలో ఇంటికి వస్తున్న ఎమ్మెల్యే అరవ శ్రీధర్, టిడిపి ఇంచార్జ్ ముక్కా రూపానంద రెడ్డికి అడుగడుగునా నాయకులు కార్యకర్తలు భ్రమరదం పట్టారు. రైల్వే కోడూరు నియోజకవర్గంలో పుల్లంపేట మండలంలో అడుగుపెట్టినప్పటి నుండి బాణాసంచాలు పేల్చి, కేకులు కట్ చేసి పూలమాలలతో ముంచెత్తారు. జై ముక్కా అంటూ నినాదాలు చేశారు. ఏది ఏమైనా చాలా సంవత్సరాల తర్వాత రైల్వే కోడూరులో వైసిపికి అడ్డుకట్ట వేయడంతో పలువురు నియోజవర్గ నాయకులు కార్యకర్తలు పాత్ర ఎంతో ఉంది. మరి చూడాలి రూపానంద రెడ్డి ఆధ్వర్యంలో రైల్వేకోడూరు అభివృద్ధి చెందుతున్నది ఆశిస్తున్న ప్రజలకు ఆయన పెద్దదిక్కు అవుతారని ఆశిద్దాం.